## ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పనాకుమారి



**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పనా కుమారిని నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆమె గిరిజన కోఆపరేటీవ్ కార్పొరేషన్ ఎండీగా ఉన్నారు. ప్రస్తుతం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్న రోణంగి గోపాలకృష్ణను బదిలీ చేశారు. ఈయన రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు.

## రైజ్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**





సంస్కృతి సంప్రదాయాల విశ్లేషణ విద్యార్థులు విలువైన జ్ఞానాన్ని పొందే అవకాశము ఉందని రైజ్ కృష్ణసాయి గ్రూప్‌ఆఫ్ ఇన్స్టిట్యూషన్ కార్యదర్శి శిద్దా హనుమంతరావు పేర్కొన్నారు. సంస్కృతిపట్ల లోతైన అవగాహన కలిగిన వారికి సహన శక్తి వంటి గుణాలు అలవాడుతాయని అయన తెలిపారు. గత రెండు రోజులుగా రైజ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను రాగ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించినట్లు మొదటి రోజున విద్యార్థిని విద్యార్థులకు వేరు వేరుగా ఖో ఖో పోటీలు నిర్వహించి విజేతలను బాలుర విభాగములో ప్రథమ, ద్వితీయ, బాలికల విభాగములో ప్రథమ, ద్వితీయ స్థానాలను నిర్ణయించి వారికీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏవి. భాస్కర రావు వివిధ విభాగాల అధిపతులతో మెమెంటోస్, మెడల్స్‌ను అందచేశారు. అనంతరము రెండొవ రోజున విద్యార్థినులకు రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిచ్చేసిన శోభారాణి, మోనిక, సంధ్య, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను నిర్ణయించారు. విజేతలకు అతిదులచేత బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమములో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమనార్. ట్రెజరర్ శిద్దా భారత్, రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక అభినందించారు. ఈ కార్య క్రమములో కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఏవి భాస్కర రావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జెవి. రమేష్, రాగ కోఆర్డినేటర్స్ సురేఖ, శిరీష, రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్స్ ఎస్. హిమచంద్రా బాబు, వెంకటేశ్వర్లు, విజయ సారా, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు వ్యాక్సిన్: రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్

**జె.పంగులూరు, జనవరి 12, ప్రభాతవార్త**



మహిళల పట్ల పెద్ద మహమ్మారిగా మారిన గర్భస్థ ముఖ ద్వార క్యాన్సర్ ను తరిమికొట్టేందుకు రోటరీ క్లబ్ కృషి చేస్తుందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్ వి రాంప్రసాద్ అన్నారు. రాంప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా సోమవారం పంగులూరులో పర్యటించారు. ఈ సందర్భంగా రోటరీ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గర్భస్థ ముఖ ద్వార క్యాన్సర్ వలన ప్రతి ఏటా లక్షలాది మంది మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ వ్యాధిని నివారించేందుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 9 నుండి 14 సంవత్సరాల లోపు బాలికలకు వ్యాక్సిన్ వేయించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఒక్కో వ్యాక్సిన్ విలువ 6 వేల రూపాయలు ఉంటుందని, రెండు నెలల తేడాతో రెండు వ్యాక్సిన్ కూడా వేయాలని, ఈ మొత్తానికి అయ్యే ఖర్చును రోటరీ క్లబ్ భరిస్తుందని రాంప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయలు డబ్బులు ఖర్చుపెట్టి, పోలియోను ఈ దేశం నుండి తరిమేసామని, దీన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉన్నామని చెప్పారు. సమాజంలో మార్పు రావడం కోసం రోటరీ నిక్కచ్చిగా పనిచేస్తుందని, సభ్యుల్లో కూడా మార్పు రావాలని, ఆ మార్పు రోటరీ క్లబ్బుల్లో స్పష్టంగా కనిపించాలని రాంప్రసాద్ అన్నారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేది స్వచ్ఛంద సంస్థని, ఈ సంస్థ ద్వారా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేస్తుంటామని చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు సెక్రటరీ రాయిని రామారావు నివేదిక చదువుతూ, పంగులూరులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, ఇరిగేషన్ పై దృష్టి పెట్టి ప్రాజెక్టు చేయాలని, రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. రోటరీ అధ్యక్షులు బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ, ఈ నెలలో జనరల్ హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని, కిడ్నీ, క్యాన్సర్ క్యాంపులు కూడా త్వరలో నిర్వహిస్తామని అన్నారు. ఓపెన్ జిమ్ము ఏర్పాటుకు రోటరీ సహకారం కావాలని, ఫండ్స్ లేకపోయినా సొంత నిధులతో పాఠశాలల్లో విద్యార్థులకు పోటీ నిర్వహిస్తున్నామని చెప్పారు. పర్యావరణను కాపాడేందుకు విద్యార్థులతో సీడ్ బాల్స్ వేయించామని, రైతులు భూసార పరీక్షలకు వస్తే, ఆ భూముల్లో ఏ పంట వేయలో చెబుతామని వీరనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ కాలి షావలి, గరిమిడి జగన్ మోహన్ రావు, చిలుకూరి వీరరాఘవయ్య, కరణం హనుమంతరావు, వివిధ క్లబ్బుల నుండి వచ్చిన రోటరీ బాధ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిద్దాం

**చీమకుర్తి, జనవరి 12, ప్రభాతవార్త**



చీమకుర్తిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని చీమకుర్తి పట్టణ తెలుగు దేశం పార్టీ నిర్ణయించింది. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. గత 29 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం గురించి కార్య కర్తల సమావేశం లో యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొని వారి సలహాలు సూచనలు తెలియ జేశారు. పట్టణం లోని కొత్త సినిమాలు సెంటర్ వద్ద జనవరి 18వ తారీకు ఘనంగా నిర్వహి స్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కార్యనిర్వహణకు సంబంధించి వారి వారి సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, కందిమల్ల గంగారావు, రావిపాటి రాంబాబు, గొల్లపూడి కోటేశ్వరావు, షేక్ జానీ,మూలే పాపిరెడ్డి, సూరంపల్లి హనుమంతరావు,రామినేని యోగయ్య, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుడిపూడి అనిల్, టౌన్ సెక్రెటరీ అవనిగడ్డ శేషయ్య, ఎడ్లపల్లి సురేష్ ఇంకా కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పవర్ ఎంప్లాయిస్ నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ, 2026 నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవాడ నందు గల " అటల్ బిహారీ వాజ్ పాయ్" విజ్ఞాన కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్ర మంలో ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగా. సాంబశివ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు టి. రఘురాం, బిజెపి ఎన్టీఆర్ జిల్లా నాయకులు శ్రీరామ్, బిఎంఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సి హెచ్. రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్ప, రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ ఆళ్ల కోటేశ్వరావు, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా అన్ని కంపెనీల అధ్యక్ష కార్యదర్శులు మరియు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగినది. తదుపరి ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డికి అందరూ కార్మిక నాయకులు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర డైరీని అందచేశారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## జనసేన క్యాలెండర్

**చీమకుర్తి, జనవరి 12, ప్రభాతవార్త**



చీమకుర్తి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో 2026వ నూతన సంవత్సర జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లపు శివప్రసాద్, టౌన్ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంగిశెట్టి బ్రహ్మయ్య, పట్టణ కార్యదర్శి గిజ్జగిరి ఘన, మోరపాకుల శివకృష్ణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పందెపు కోడి..

### - రెండు నెలల వయసు నుంచే ప్రత్యేక శిక్షణ



**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో సంక్రాంతి సంబరాలకు కోళ్ళు రెడీ అంటున్నాయి. పందెపు రాయళ్ళపు ఉత్కంఠ భరిత జూదం, చూసేవాళ్ళకు సరదాళ్ళ సంబరమైన పందెనికి కోళ్ళను ఎలా సిద్దం చేస్తారనేది ఆసక్తికరం. రెండు నెలల వయసు నుంచే ప్రత్యేక శిక్షణ ప్రారంభించి 16 నెలల నుంచి పోటీకి దించుతారు. మరో వైపు వీటిని అడ్డుకోవ డానికి పోలీసులు సైతం సన్నద్ధమవుతున్నారు. కోళ్ళ రకాలు కాకి, సవల, డేగ, నెమలి, కౌజు, పింగల, ముంగిస, కొక్కిరాయి, శేషువ, పచ్చకాకి, కెక్కర, రసంగి, సేతు, అబ్రాస్, చిత్ర ఇవి రకాలు. పోటీల్లో తలపడే కోడిపుంజుల ధర ఒక్కొక్కటి రూ.10వేల నుంచి రూ.50వేల వరకు ఉంటుంది. ఒక్కో ఆటకు రూ.5వేల నుంచి రూ.50వేల వరకు పందెం కాస్తుంటారు. పోటీల్లో మృతి చెందిన కోళ్ళను తినేందుకు చాలా మంది భోజన ప్రియులు ఇష్టపడుతుం డడంతో వాటికి వేలల్లో డిమాండ్ ఉంటుంది. శరీరం చురుగ్గా ఉండేందుకు వారానికి ఒకసారి పదినిమిషాల పాటు ఈత కొట్టిస్తారు. కొవ్వు చేరకుండా యుకలిప్టర్స్ ఆకులు, కుంకుడు ఆకులు, ఎదురాకులు, నీటిలో వేసి బాగా మరగబెట్టాక కొద్దిగా చల్లబరిచి స్నానం చేయిస్తారు. దీనినే నీరు పోతలు అంటారు. 40 రోజుల ముందు నుంచి గుడ్డు తెల్లసొన పెడతారు. సాయంత్రం 4గంటలకు గింజ మేత వేస్తారు. కఫం పట్టకుండా శరీరం గట్టిపడేం దుకు శాఖాలు, ఆవిరి పట్టడం లాంటివి చేస్తారు. దీనిని ఒక చోట ఒక లాగా చేస్తుంటారు. పెనం మీద సారా లేదా చీప్‌నిక్కర్ వేసి దాని నుంచే వచ్చే ఆవిరి పట్టిస్తారు. దీంతో కోడి వళ్ళు గట్టిపడు తుంది. రింగ్‌లో ఐదారు కోళ్ళను వదిలేసి ఏది చివరి వరకు ఉంటుందో చూస్తారు. మిగిలినవి అలా ఉండేలా అలవాటు చేస్తారు. కోడి కత్తి చూసేందుకు చిన్నగా ఉన్నా తగిలితే రక్తం దారలై పారుతుంది. దెబ్బతగిలిన కోడి క్షణాల్లో కుప్పకూలిపోతుంది. కోడి పందెల బరుల్లో వీటి పాత్ర ఎంతో కీలకం. సంక్రాంతి సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఊరులోనూ వీటిపై చర్చ జరుగుతుంది. కోడి కత్తులను ఆరెంచల సాన పడతారు. విరిగిపోకుండా మొనవంగకుండా ఉండాలంటే ఎంతో గట్టితనం అవసరం. అందుకే భారీ వాహనాల చక్రాల బేరింగ్‌ల్లో వినియోగించే చైన్‌లెస్ స్టీల్‌తో వీటిని తయారు చేస్తారు. వీటిని అత్యంత గట్టితనం ఉంచేందుకు ఆరుసార్లు కొలిమిలో కాలుస్తారు. సంక్రాంతి కోడి పందెల బరుల్లో పుంజు కాళ్ళకుకత్తులు కట్టే వాళ్ళకి గిరాకి ఉంటుంది. పండుగ నాలుగు రోజులు వీరికి మంచి డిమాండ్ ఉంటుంది. కత్తి కట్టడంలోనే పందెం ఆధారపడి ఉంటుందని భావిస్తారు. పందెం పుంజు కుడి కాలి పిల్లవేలికి కత్తి కడతారు. పందెం జరుగుతున్నంత సేపు పుంజు కాలిని కత్తికట్టే వ్యక్తి గమనిస్తూనే ఉంటాయి. విరిగిన, దిశ మారిన పందెం నిలుపు కత్తిని సరి చేసి మళ్ళీ ప్రారంభిస్తారు. పందెం గెలిస్తే లక్షలు చేతులు మారు తాయి. అందుకే వీరికి రోజుకు రూ.25వేల నుంచి రూ.35వేల వరకు నిర్వాహకులు ముట్టచెపుతారు. జిల్లాలో పందెల కోత మొదలైంది. ఒకప్పుడు సరదాగా వేసుకునే కోడి పందెం ఇప్పుడు జూదంగా మారింది.దాని మాటున కొట్లాట జరుగుతుంది. నిర్వాహ కులకు అతి పెద్ద ఆదాయ వనరుగా మారింది. బరుల వద్దే మద్యం ఏరులై పారుతుంది. అనేక జూదక క్రీడలు అక్కడే నడుస్తున్నాయి. గత ఏడాది పోలీసులు మొక్కుబడిగా కేసులు నమోదు చేసి యధేచ్ఛ గా బరులు సాగించారు. ఈ ఏడాది జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు జిల్లాపోలీసు అధికారులకు ఎక్కడైనా కోడి పందెలు ఆడినట్లు తెలిస్తే వెంటనే కట్టడి చేయండని హుకుం జారీ చేశారు. అయితే జిల్లా వ్యాప్తంగా పది చిన్నచితక మరో 50 సంక్రాంతికి రెండు రోజుల ముందు నుంచే పందెలు వేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత ఏడాది జిల్లాలో కోడి పందాలు విచ్చలవిడిగా జరిగాయి. కొత్తపట్నం మండలం గమళళపాలెం, పెద్దకొత్తపాలెం, ఒంగోలు మండలం దేవరంపాడు, పాతపాడు, గుండాయపాలెం, టంగుటూరు మండలం కొణిజేడు కొండ మీద పశుముద్ర, రాయవారిపాలెం, సింగరాయకొండ మండలం సముద్రతీర ప్రాంతం పాకల, బింగినపల్లి, కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు మండలం, పెద్ద కొత్తపాలెం, చాకిరాల, గుడ్లూరు మండలం మోచర్ల, వీరేపల్లి పలు గ్రామాల్లో, కనిగిరి నియోజకవర్గంలోని హనుమంతునిపాడు, పీసీపల్లి, సీఎస్‌పురం, పామూరు మండలాలతో పాటు గిద్దలూరు, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల్లో కూడా కోడిపందాలు వేయడానికి సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## సామాజిక చైతన్యంలో రచయితల పాత్ర అసామాన్యం

*- ఒంగోలు శాసనసభ సభ్యులు దామచర్ల జనార్ధన్*

**కొత్తపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



సామాజిక చైతన్యములో రచయితల పాత్ర ఆషాయమాన్యమని శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం మహానటి సావిత్రి కళాపరిషత్ కొత్తపట్నం వారి ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నాటక రచయిత డాక్టర్ భరద్వాజ రావినూతల ఆరచిత " జీవనరత్నం" సుకలనం పుస్తక ఆవిష్కరణ సభలో సాయిబాబా మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం ఓ నాటక రంగం పాత్ర గణనీయమైనదని నటుడిగా ఉపాధ్యాయునిగా దర్శికేంద్రునిగా పాటల రచయితగా విభిన్న రంగాలలో ప్రతిభా మూర్తి అయిన భరద్వాజ జీవితం నేటి సమాజానికి ఒక ఆదర్శమైన మార్గదర్శకమని పేర్కొన్నారు. ఓ ఎస్ డి యు చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ రచయిత భరద్వాజ రచనలు సామాజిక బాధ్యత కలిగి సర్వ మానవ సౌభ్రతత్వాన్ని కలిగి సామాజిక ప్రయోజనకంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కళాపరిషత్ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ గాయకులు ఐ మురళీ కృష్ణను"సుమ దోర సర్వనిధి"పురస్కారముతో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పద్దతు లను ఘనంగా సత్కరించారు. సుప్రసిద్ధ రచయిత పిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం పుస్తక సమీక్ష గావించారు ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు ఎన్ ఉమామహేశ్వరరావు రావినూతల హరిబాబు ఏసుబాబు మల్లవరపు శీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రచయిత భరద్వాజ సుభాషిని దంపతులను ఘనంగా సత్కరించారు.

## యువతే దేశ భవిష్యత్

**- స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జేసీఐ ఒంగోలు యూత్ డే వేడుకలు**

**ఒంగోలు, ప్రభాతవార్త**




జేసీఐ ఒంగోలు సంస్థ అధ్యక్షులు శబరీనాథ్ పి.నాయర్ అధ్యక్షతన, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యూత్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న యువ వ్యక్తిత్వాలకు యూత్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. చార్టర్డ్ అకౌంటెంట్ నరపరెడ్డి చైతన్య రెడ్డి, బెథూన్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ తరిగోపుల స్వాతి, చార్టెడ్ అకౌంటెంట్ దుద్దు సౌమ్య, ప్రముఖ ఇన్ఫ్లూయెన్సర్ ఎస్‌కే రహమాన్ యూత్ ఎక్సలెన్స్ అవార్డులు అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు 2 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ మేడా శ్రీనివాసరావు హాజరై, యువత సమాజాభివృద్ధిలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో జోన్ వైస్ ప్రెసిడెంట్ హెచ్‌జీఎఫ్ కె వరుణ్ కుమార్, సెక్రటరీ వీరబ్రహ్మం, ట్రెజరర్ జనసేవ శ్రీనివాస రావు పాల్గొన్నారు. అలాగే జేసిఐ ఒంగోలు గవర్నింగ్ బోర్డ్ సభ్యులు సాత్విక్, విష్ణు, ఆఖిల్, శివ కోటి రెడ్డి, వంశీ కృష్ణ నూనె, నాగార్జున రెడ్డి తదితర సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యువతలో నాయకత్వ లక్షణాలు, సేవా భావన పెంపొందించడమే లక్ష్యంగా జేసీఐ ఒంగోలు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా యువజన దినోత్సవ నిర్వహణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



జిల్లా యువజన సంక్షేమ శాఖ, స్టెప్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించు కుని జాతీయ యువజన దినోత్సవం ఒంగోలులోని కొత్త పట్నం బస్టాండ్ నందు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ఒంగోలు ఎమ్మెల్యే దామ చర్ల జనార్దన్, కలెక్టర్ పి.రాజా బాబు, స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.శ్రీమన్నారాయణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరిపురం వెంకటరావు పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు యువతను ఉద్దేశించి స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకం అని, అంతే కాకుండా ఆయన అడుగుజాడలలో నడవడం యువత అలవర్చు కుంటే ఎన్నో విజయాలను సాధించే అవకాశం ఉంటుందని ప్రసంగించడం జరిగింది. జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద చాలా చిన్న వయస్సులోనే అనేక విజయాలు సాధించడం జరిగిందని, అదే విధంగా యువత కూడా చిన్నప్పటి నుండే క్రమశిక్షణ కలిగి ఉండి అన్ని విషయాలలో అవగాహన పెంచుకోవడం ద్వారా స్వామి వివేకానంద సూక్తులను ఆదర్శంగా తీసుకొని జీవిస్తే అనేక విజయాలు సాధించే అవకాశం ఉందని తెలియజేశారు. శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా స్థాయి యువజనోత్సవంలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రంతో పాటు మెమోంటోలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ కే.వెంకటేశ్వరరావు, వివిధ యువజన సంఘాల సభ్యులు, వివిధ కళాశాల యుతీ, యువకులు, కళాశాల అధిపతులు, జిల్లా యువజన సంక్షేమ శాఖ, స్టెప్ పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది

**ఒంగోలు, ప్రభాతవార్త**



యువత శక్తి అపరిమితమైనదని వారి చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. వారి కలలే అవకాశాలని వివేకానందుడు పేర్కొన్న సూక్తిని ప్రతి ఒక్క యువత ఆచరించి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని వివేకానంద యొక్క జయంతి సందర్భంగా రిమ్స్ హాస్పిటల్ ఆవరణలో గల నర్సింగ్ కాలేజీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సూచనల మేరకు వివేకానంద యొక్క జయంతి వారోత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివేకానందుని స్మరించుకొని ప్రతి యువత లక్ష్యం చేరేవరకు ప్రయత్నించాలన్నారు. ప్రేమ పరస్పర గౌరవం మరియు అహింసతో కూడిన ప్రపంచాన్ని నిర్మించాలన్నారు. అదేవిధంగా సే నో టు డ్రగ్స్ అనే నినాదాన్ని సమాజంలో ప్రతి ఒక్క యువత ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జువైల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ రత్నప్రసాద్ మరియు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - సియం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ పలు అంశాలపై సమీక్ష

**ఒంగోలు, ప్రభాతవార్త**





ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఆయా రంగాలలో జిల్లాకు సంబంధించిన ప్రగతి మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం సచివాలయం నుంచి మంత్రులు, కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. జీఎస్‌డీపీ 10 సూత్రాలు, ఆదాయార్జన శాఖల పనితీరు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీపీపీ సహా పెట్టుబడుల ప్రతిపాదనలు, ఆర్టీజీఎస్, వాట్సప్ గవర్నెన్స్, ప్రభుత్వ పనితీరు, పథకాల అమలుపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్న తీరు, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా అందుతున్న సేవలు, నూతన ఉపాధి హామీ పథకం, పారిశుధ్యంపై జిల్లాల వారీగా ముఖ్యమంత్రి సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ నెలాఖరు నాటికి ఈ ఫైల్స్ విదానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్యం, రిజిస్ట్రేషన్లు, ఐసీడీఎస్, ఏపీఎస్ఆర్టీసీ సేవలపై మరింత దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను మార్చి 15వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

6_6.qxd 1/12/2026 11:57 PM Page 1



## సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కట్టిన చర్యలు తప్పవు

**- ఎస్పీ , వి .హర్షవర్ధన్ రాజు**





**అద్దంకి జనవరి 12,ప్రభాతవార్త**
సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఊపేక్షించే ప్రశ్నలేదని జిల్లా ఎస్పీ విష వి.హర్షవర్ధన్ రాజు అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విలీనమైన పోలీస్ స్టేషన్లను ఆయన సోమవారం తనిఖీ చేశారు.మేదరమెట్ల, కొరిశపాడు, జె. పంగులూరు, అద్దంకి స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డులు పరిశీలించి నమోదైన కేసులపై ఆరా, తీశారు.నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ తరుచు విజిబుల్ పోలీసింగ్ చేపడుతూ నేరాలను కట్టడి చెయ్యాలిసైబర్ నేరాల అడ్డుకట్టకు అవగాహనే అసలైన అస్త్రం:జిల్లా ఎస్పీ..పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, వృత్తిపట్ల నిబద్ధత,అంకిత భావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి:జిల్లా ఎస్పీ ..సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడి పందాలు, గుండాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎస్పీ కుటుంబ సభ్యులతో సంతోషకరమైన వాతావరణం లో సంక్రాంతి పండుగ జరుపుకోవాలి.. ఎస్పీ గారుజాతీయ రహదారి పై ప్రయాణించే వాహన చోదకులు భద్రత ప్రమాణాలు పాటించాలి...ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సిసి కెమెరాల పని తీరుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్న ఎస్పీ ..వివిధ కేసులో నమోదైన పాత వాహనాలను కోర్టు అనుమతితో డిస్పోస్ చేయాలని సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగామేదరమెట్ల, అద్దంకి, మేదరమెట్ల పోలీస్ స్టేషన్లలో ఆయన మొక్కలు నాటారు.పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును, కేసుల నమోదు, ప్రజలకు అందుతున్న సేవలు, శాంతి భద్రతలను క్షేత్ర స్థాయిలో పోలీస్ స్టేషన్ లను సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, పాత పోలీస్ క్వార్టర్స్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పలు సిడి ఫైల్స్ ను మరియు జనరల్ డైరీ తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని,మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు,/చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. చెడు నడతకలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.రోడ్డు భద్రతలో భాగంగా గో స్లో పేరుతో జాతీయ రహదారి పై లో ఇసుక నింపిన డ్రమ్స్ ను పరిశీలించారు. డ్రమ్స్ పై సైబర్ నేరాల పై అవగాహన కల్పించడంతోపాటు సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలను నడపరాదు అంటూ వాటి పై వ్రాయించాలని సిబ్బంది కి సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పండుగలు, ఉత్సవాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్టేషన్ల విలీనంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పోలీస్ సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన, కేసుల దర్యాప్తులో నాణ్యత, రికార్డుల నిర్వహణలో స్పష్టత ఉండాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండి, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట వెంట దర్శిసబ్ డివిజన్ డిఎస్పీ లక్ష్మినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, అద్దంకి రూరల్ సీఐ మల్లిఖార్జనరావు ,ఎస్ ఐలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న కబడ్డీ పోటీలు



**బల్లికురవ, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఫ్రెండ్స్ సర్కిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా కబడ్డీపోటీల నిర్వహణ విజయవంతంగా కొనసాగుతుంది. భారతదేశ సంస్కృతి, సంప్రదాయ క్రీడల్లో భాగమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ, విజయవంతంగా కొనసాగడం పట్ల గ్రామస్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండవ రోజు అద్దంకి మక్కెనవారిపాలెం జట్లు తలపడగా మక్కినవారిపాలెం విజయం సాధించింది. గోవాడ, గోకనకొండ, జట్లు తలపడగా గోకనకొండ జట్టు ఘన విజయం సాధించింది. అదే విధంగా ఏనుగుపాలెం, కొమ్మాలపాడు జట్లు తలపడగా కొమ్మాలపాడు విజయం సాధించింది. అద్దంకి, కొప్పెరపాడు జట్లు తలపడగా కొప్పెరపాడు విజయం సాధించింది. కూకట్లపల్లి, గోకనకొండ సీనియర్స్ జట్లు తలపడగా గోకనకొండ సీనియర్స్ విజయం సాధించింది. మరో పోటీలో డేంజర్ బామ్స్, నెహ్రూ నగర్ జట్లు తలపడగా నెహ్రూ నగర్ జట్టు విజయం సాధించింది. రెండవ రోజు అధిక సంఖ్యలో క్రీడ అభిమానులు కాబట్టి పోటీలను తిలకించారు. క్రీడాకారులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు జీవరత్న, ముసలయ్య, దమ్ము అంజయ్య, కొండలు పర్యవేక్షించగా, మ్యాచ్ రిఫరీలుగా అంకమ్మరావు, పిచ్చయ్య, రాము, గోపి, దానరావులు వ్యవహరించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**బల్లికురవ, జనవరి 12, ప్రభాతవార్త**
స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాజుపాలెంలో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడైన స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పిన మహా గొప్ప వేదాంత తత్వవేత్త, ఆధ్యాత్మిక గురువు హిందు యోగి వివేకానంద అన్నారు. మానవసేవే మాధవ సేవ అనే సూక్తి ద్వారా, మానవాళికి సేవ చేయడమే నిజమైన దైవారాధనగా ఆయన పేర్కొన్నారు. యువత దేశానికి భవిష్యత్తు అని వారి శక్తిని నిర్మాణాత్మకమైన పనులకు వినియోగించుకోవాలని ఉద్బోధించిన మహా గొప్ప తత్వవేత్త అని కొనియాడారు. వివేకానందుని స్ఫూర్తితో భారతదేశ ఘన కీర్తి చాటి చెప్పే విధంగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## సమగ్ర శిక్ష అధికారుల సమీక్షా సమావేశం



**మార్టూరు, జనవరి 12, ప్రభాతవార్త**
మార్టూరు మండలంలోని విద్యాశాఖ కార్యాలయం నందు సమగ్ర శిక్ష ద్వారా అమలు చేయబడుతున్న వివిధ అంశాలపై జిల్లా సమగ్ర శిక్ష ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ వి.సత్యసాగర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రతినిధిగా పాల్గొన్న ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ వి.సత్య సాగర్ మాట్లాడుతూ రానున్న 2026-27 విద్యా సంవత్సరానికి బడ్జెట్ వార్షిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దూర ప్రాంతం నుంచి పాఠశాలలకు హాజరవుతున్న అర్హులైన విద్యార్థులకు రావాణా భత్యం కల్పించుటకు ప్రతిపాదన పంపాలని, అదే విధంగా కాలానుగుణంగా పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల కొరకు అవసరమైన చోట సీజనల్ వసతి గృహాలు ఏర్పాటుకు ప్రతిపాదన పంపించాలని 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు కలిగిన బడి ఈడు పిల్లలైన ప్రతి ఒక్కరు బడిలో ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని, రానున్న విద్యాసంవత్సరానికి 1వ తరగతిలో అడ్మిషన్ పొందుటకు అవసరమైన 5 ప్లస్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో నమోదు చేయుటకు చర్యలు తీసుకోవాలని, 15 రోజులు పైబడిన పాఠశాలకు గైర్హాజరవుతున్న వారి పట్ల సీఆర్పీలు ప్రత్యేక దృష్టి పెట్టి వారిని బడిలో చేర్పించాలని సూచించారు.

### అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య



**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**
దర్శి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో పర్యటించారు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఉడా గ్రాండ్‌తో 10 వార్డులో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. పలు చోట్ల వీధి లైట్ల ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వరరావు, 10వ వార్డు కౌన్సిలర్ దత్తు, ఏఈ శ్రీరామ్‌మూర్తి, వెంగళరావు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే లక్ష్యం.. ప్రజా సేవే ధ్యేయం

**- యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు**



**పెద్దదోర్నాల, జనవరి 12, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు గ్రామాభివృద్ధినే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని స్పష్టమైంది. ఈ మేరకు పెద్దదోర్నాల మండలం ఎడవల్లి గ్రామంలో సోమవారం 20 లక్షల రూపాయల వ్యయ అంచనాలతో సిమెంట్ రోడ్డుకు, 12 లక్షల నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎడవల్లిలో జరిగిన సభకు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏరువ మల్లిఖార్జునరెడ్డి అధ్యక్షత వహించారు. టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందుతూనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే నా ధ్యేయమన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఎడవల్లిలో చేసిన అభివృద్ధి పనులు ఏమి లేవని వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తుందని వివరించారు. టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులుగా చేసిన వారి కంటే టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఎన్నో అభివీద్ధి పనులు చేసి చూపించడం మనం చూస్తున్నామని, ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన మురళి మాట్లాడుతూ గూడూరి ఎరిక్షన్‌బాబు హామీ ఇస్తే నెరవేర్చే దాకా నిద్రపోడని, ఇటువంటి నాయకులిన ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీ మాజీ మండల కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామ గ్రామాన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గూడూరి ఎరిక్షన్‌బాబు ఎమ్మెల్యే కాకపోయినప్పటికి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అశాఖల అధికారులు, టీడీపీ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు వై.మల్లిఖార్జునరెడ్డి, మండల సొసైటీ అధ్యక్షుడు టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శులు బట్టు సుధాకర్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడి లక్ష్మయ్య, టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఇరకసాని దేవయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, ఎస్సీ సెల్ టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి, షేక్ మంజూరు, షేక్ మౌలాలి, పలువురు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఉచిత గ్యాస్ సిలిండర్లను టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో గ్యాస్‌ఏజెన్సీ ప్రతినిధి రావిక్రిందిలక్ష్మీ,నరసింహారావు,లబ్దిదారులు పాల్గొన్నారు.

### 2029 జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత వచ్చేదే నిజమైన సంక్రాంతి

**- పులి వెందుల జగనన్నదైతే, యర్రగొండపాలెం చంద్రశేఖరన్నదే**

**- ఎమ్మెల్యేగా మీరు గెలిపిస్తే, రాష్ట్ర అధికార ప్రతినిధిగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర పార్టీ గొంతుకగా నిలిచాడు**

**- రాష్ట్ర అధికార ప్రతినిధి, మహిళ నాయకురాలు ఆరే శ్యామల**



**యర్రగొండపాలెం, జనవరి 12, ప్రభాతవార్త**
రాష్ట్రంలో పులి వెందుల తరువాత రెండవ పులి వెందులగా ఉన్న నియోజకవర్గం యర్రగొండపాలెం అని, పులివెందుల జగనన్నదైతే, యర్రగొండపాలెం చంద్రశేఖరన్నదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల పోటీలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. జాతీయ స్థాయి ఎడ్ల పందేలకు ముఖ్య అతిథిగా వచ్చిన ఆరే శ్యామల సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో జగనన్న ప్రభుత్వంలో వచ్చిన ప్రతి సంక్రాంతి పండుగ ప్రతి పేదవాడు, రైతులు ఆనందంతో చేసుకున్నారని, ్రతి రైతు మోములో ఆనందం కనపడేదని, ఈ దుష్టకూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గిట్టుబాటు ధరలు లేక రైతు ముఖంలో ఆనందం కరువైపోయిందని, అదే విధంగా సంక్షేమ పథకాలు రద్దయి పోయి పేదవాడి అకౌంట్లలో డబ్బులు పడక పోవడంతో పేదవాడి మోమున నవ్వు భోసిపోయిందని నిజామా అబద్దమా చెప్పలంటూ ఎడ్లపందేల ప్రదర్శనను చూడటం కోసం వచ్చిన రైతులను ప్రజలను ప్రశ్నించారు. నిజమే నిజమే అనే సమాధానం సభలో పాల్గొన్న జనం నుంచే ఆమె రాబట్టింది. అందుకే ఇక గట్టిగా రెండు సంక్రాంత్రులకు మాత్రమే ఈ కూటమి ప్రభుత్వపు దరిద్రం ఉంటుందని ఆ రెండు సంక్రాంత్రులను దాటుకుంటే చాలు మళ్ళీ 2029లో జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత వచ్చే సంక్రాంతి మన పాలిట వరాల సంక్రాంతిగా మారుతుందని ఆమె అన్నారు. అంతే సభ ఇలలతో గోలలతో హోరెత్తిపోయింది. జగన్ జిందాబాద్, తాటిపర్తి జిందాబాద్ అనే నినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డిలతో పాటు యర్రగొండపాలె నియోజకవర్గ, కొండపి నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం రెండవ రోజు జరిగిన 6 పండ్ల విభాగపు పోటీలలో 12 జతలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో గెలిచిన 9 జతలకు 9 బహుమతులు రూ.2,58000 నగదును 9 జతల విజేతలకు దుశ్శాలువాలతో సన్మానించి షీల్డ్‌లతో పాటు నగదును ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అందజేశారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**
ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇల్లు మంజూరు చేయాలని ఏఐవైఎఫ్‌జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు మంజూరు చేయాలని సోమవారం డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.రామాంజి యాదవ్, సీపీఐ నాయకురాలు సీహెచ్ అరుణ, అంజమ్మ, దానమ్మ ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ముండ్లమూరు, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని ఈదర గ్రామంలో ఈదర జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 1984- 1986 విద్యను అభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు పూర్వ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ తెలుగు 12 ఉపాధ్యాయులు సుబ్బారావు మాస్టర్‌ని ఘనంగా సన్మానించారు. సిరిపోతు శ్రీనివాసరావు సహకారంతో పూర్వ సమ్మేళన విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలని నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బచ్చు ఏడుకొండలురెడ్డి, బొమ్మినేని ఏడుకొండలు, నల్లబోతు ఏడుకొండలు, వేముల శ్రీనివాసావు, ఎం.కొండయ్య, కోటయ్య, రుద్రయ్య మాస్టర్, కొల్లిశెట్టి చంద్ర, కొలిశెట్టి సుబ్బారావు, నల్లబోతు శ్రీను, బొప్పిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో ఆధ్యాత్మిక చింతన ఏంతో అవసరం

**- ఆధ్యాత్మిక చింతనకు బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం కేరాఫ్**

**- డీఎస్పీ డాక్టర్ యు. నాగరాజు**



**మార్కాపురం, జనవరి 12, ప్రభాతవార్త**
పోటీతో నిండిన నేటి ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అత్యంత అవసరమని డీఎస్పీ డాక్టర్ యు. నాగరాజు పేర్కొన్నారు. పితా శ్రీ బ్రహ్మా బాబా 57వ స్మృతి దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం ఓం శాంతి బ్రహ్మకుమారీ స్విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్. కనకదుర్గ, ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. రమణ, బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వాహకులు బ్రహ్మకుమారి, రామడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న ఒత్తిడి, పోటీ వాతావరణంలో మనస్సుకు ప్రశాంతత, ఏకాగ్రత ఎంతో అవసరమని అన్నారు. ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంపొందిస్తూ మానసిక స్థైర్యాన్ని కలిగించే దిశగా బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న పిన్నిక నాగార్జున యాదవ్‌తో పాటు పలువురు యువకులను డీఎస్పీ నాగరాజు ప్రశంసాపత్రాలతో సత్కరించారు.

## రైతులు పంట వివరాలు నమోదు చేయించుకోవాలి



**తాళ్లూరు, జనవరి 12,ప్రభాతవార్త**
రైతులు తమ పంట వివరాలనుఈ క్రాప్ బుకింగ్‌లో తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదురావు అన్నారు. మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాల్లో ఈ క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ పంట వివరాలు నమోదు చేసుకోవటంతో ప్రభుత్వం అందించే పథకాలకు అర్హత సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి సాగులో తీసుకోవాల్సి న జాగ్రత్తలను రైతులకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఆహ్లాదంగా గడిపిన నాటి మిత్రులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**తాళ్లూరు, జనవరి 12,ప్రభాతవార్త**
మండలంలోని బొద్దికూరపాడులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 97 నుండి 200001 వరకు పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు అందరూ కలసి స్నేహ సంక్రాంతి సిల్వర్ జూబ్లి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో దర్శి, తాళ్లూరు మండలాలలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ప్రతిభ చాటిన తూర్పు వెంకటాపురం జడ్పీ పాఠశాల, తూర్పు గంగవరం జడ్పీపాఠశాల, చందలూరు జడ్పీ పాఠశాల విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంగోలు ఆంధ్ర కేసరి విద్యాలయ రిజిస్టర్ హరిబాబు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ ఎం సత్యనారాయణ లు విద్యార్థులకు బహుమతులు అందించారు. పూర్వ విద్యార్థులలో ఉన్నత స్థాయిలో ఉన్న వారి సహకారంతో ఏపీ క్రియోటివ్ అండ్ కల్చరర్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శ్రీనివాస కళా నృత్యం, కూడిపూడి నృత్యం, హైదరా బాద్ కు చెందిన ద్విపా ఆకాడమి కళాకారుల పేర్ని నృత్యం, విజయవాడ కు చెందిన వాగ్దేవి కూడిపూడి విద్యాలయ అకాడమికి చెందిన నప్పు శివ కుమారి శిష్య బృందంచే కనులు పండువగా నృత్యాలు నిర్వహించారు.26 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చి ఒకరునొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు ఎస్.అంజిరెడ్డి,విద్యార్థులు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నపురెడ్డి వీరనాగిరెడ్డి, పులి చిన్న ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డీఎంహెచ్‌ఓగా డాక్టర్ వాణిశ్రీ బాధ్యతల స్వీకరణ



**మార్కాపురం, జనవరి 12,ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారునిగా (డీఎంహెచ్ఓ) డాక్టర్ వాణిశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక కోర్టు సెంటర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి కృషి చేస్తారని డాక్టర్ వాణిశ్రీ తెలిపారు. జిల్లాలోని అన్ని పిహెచ్సీ కేంద్రాల్లో ఒకరిద్దరు మినహా దాదాపు అన్ని పోస్టుల్లో వైద్యులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయని ఆమె అన్నారు.నూతన డీఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ వాణిశ్రీని డాక్టర్ కే.రాహుల్, ఎన్జీవో అసోసియేషన్ నాయకులు డి. నాగేందర్ రెడ్డి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### నిధులు, హక్కులు లేని వి.బి.జి రాంజీ రద్దు చేయాలి AIKMS డిమాండ్



**సింగరాయకొండ, జనవరి 12, ప్రభాతవార్త**
గ్రామీణ పేదలకు ఉపాధి హక్కును కల్పించిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ)ను కొనసాగించి, నిధులు-హక్కులు లేని వికసిత్ భారత్ గ్యారంటీ ఆఫ్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ (వి.బి-జి రాంజీ) పథకాన్ని రద్దు చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (AIKMS) డిమాండ్ చేసింది. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు AIKMS ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ కే. నాంచార్లు మాట్లాడుతూ, గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం 2025 డిసెంబరు 16న పార్లమెంటులో వి.బి-జి రాంజీ బిల్లును ఆమోదించి, డిసెంబరు 18న రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మార్చిందని విమర్శించారు.ఈ పథకంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హక్కును రద్దు చేసి, ఆ భారం రాష్ట్రాలపై మోపిందన్నారు. దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఏటా సుమారు రూ.5 వేల కోట్ల నిధులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. నిధులు లేకుండా 125 రోజులు పని కల్పిస్తామనడం బూటకమని అన్నారు.ఈ పథకం అమలుతో గ్రామీణ పేదలే కాకుండా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్న ఉద్యోగులు కూడా ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల వి.బి-జి రాంజీ పథకాన్ని రద్దు చేసి, ఎంఎన్ఆర్ఈజీఏను కొనసాగించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో AIKMS మండల నాయకులు కృష్ణయ్య,ముద్రగడ వెంకటేశ్వర్లు,ఆవులయానాదమ్మ,దాసరి అంజయ్య,ముద్రగడకొండమ్మ పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో బీచ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**- రామయ్యపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్**



**సింగరాయకొండ, జనవరి 12, ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో కోస్టల్ తీరంలోని ప్రధాన బీచ్‌లకు సందర్శకుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామయ్యపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ (మెరైన్) ఇన్‌స్పెక్టర్ జి. శివన్నారాయణ సూచించారు.సోమవారం పాకల పల్లిపాలెం కామాయపట్నం అలగాయపాలెం బీచ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మెరైన్ సీఐ మాట్లాడుతూ సముద్రంలో లోతులోకి వెళ్లకుండా ఒడ్డున మాత్రమే స్నానం చేయాలని ఆయన పేర్కొన్నారు. సముద్రపు అలలు ఒక్కసారిగా మారే ప్రమాదం ఉండటంతో పాటు తీరం నుంచి లోపలికి లాగే రిప్ కరెంట్స్ అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఇటీవల వచ్చిన తుఫాన్ల కారణంగా తీర ప్రాంతాల్లో గుంటలు ఏర్పడి ఉండే అవకాశం ఉందని తెలిపారు.మహిళలు, చిన్నపిల్లల పట్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, యువత ఒంటరిగా లేదా పెద్దలకు తెలియకుండా బీచ్‌లకు వెళ్లవద్దని సూచించారు. పోలీస్ పర్యవేక్షణ లేని బీచ్‌లకు వెళ్లకూడదని స్పష్టం చేశారు.సెల్ఫీలు, ఫొటోల కోసం ప్రమాదకరంగా ప్రవర్తించవద్దని, విలువైన వస్తువులు, బంగారు నగలు తీసుకురాకపోవడం మంచిదని తెలిపారు. మద్యం సేవించి బీచ్‌లకు రావడం ప్రమాదకరమని, అలా వచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చీకటి పడిన తర్వాత నీటిలోకి వెళ్లరాదని, సాయంత్రం 6 గంటల లోపు బీచ్‌ను విడిచిపెట్టాలని సూచించారు. ఈత రాని వారిని నీటిలోకి అనుమతించవద్దని, ఎరుపు జెండాలు, హెచ్చరిక బోర్డులు, పోలీస్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. గత ఏడాది కనుమ రోజున పాకలపల్లెపాలెం బీచ్‌లో జరిగిన విషాద ఘటనను గుర్తు చేస్తూ ప్రజలు మరింత అప్రమత్తం గా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**పొన్నలూరు ,జనవరి 12 ,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పొన్నలూరు గ్రామ శివారులోని పొలాల మధ్య పేకాట ఆడుతున్న ఐదుగురిని పొన్నలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీసులు మండలంలో పేకాటపై ప్రత్యేక దృష్టి సారించి తగిన సమాచారం సేకరించుకొని దాడులు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో పొలాల మధ్య పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై పి. సత్యనారాయణ తమ సిబ్బందితో కలిసి సోమవారం దాడులు నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 5 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 7300 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని అదేవిధంగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**వలేటివారిపాలెం, జనవరి 12, ప్రభాతవార్త**
వలేటివారిపాలెం మండలంలోని నలదలపూరు గ్రామంలోని పొగాకు బార్నిల వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. అతని వయసు సుమారు 45, 50 సంవత్సరాలు దాకా ఉండవచ్చు. అతని ఒంటి మీద వెలిసిపోయిన పచ్చ రంగు చొక్కా, గల్లలుంగి వేసుకుని ఉన్నాడు. మెడలో ఎరుపు రంగు దారం ఉంది. మృతి చెందిన వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే వలేటివారిపాలెం పోలీసు స్టేషన్ ఎస్సై మరిడి నాయుడు ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

7_7.qxd 1/12/2026 11:59 PM Page 1



## పాఠ్య పుస్తక రచనలో ఉల్లగల్లు ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు



**ముండ్లమూరు, జనవరి 12, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధక శిక్షణా మండలి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల రూపకల్పన కార్యక్రమంలో ముండ్లమూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ఉల్లగల్లు ఉపాధ్యాయుడు బేతా వెంకటేశ్వర్లుకు అవకాశం దక్కింది. ఈ విషయమై ఆయన ఏపీఎస్‌సీఈఆర్‌టీలో మరి కొంత మంది ఉపాధ్యాయులతో కలిసి పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2023కి అనుగుణంగా వచ్చే విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఉండే పాఠ్య పుస్తకాల్లో కొన్ని మార్పులు చేస్తున్నారు. ఈ కీలక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణ మండలి ఆధ్వర్యంలో మంగళగిరిలో పలు దశల్లో కార్యశాలలు నిర్వహిస్తున్నారు. 2024 నవంబర్ 3 నుంచి 8 వరకు, నవంబర్ 26 నుంచి 29 వరకు, డిసెంబర్ 6 నుండి 12 వరకు, డిసెంబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు అలాగే 2026 జనవరి 5 నుండి 11వరకు ఈ కార్యశాలలు జరిగాయి. ఈ శిక్షణా శిబిరాల్లో ప్రాథమిక తరగతుల పరిసరాల విజ్ఞానం సెమిస్టర్ 1 పాఠ్యపుస్తకం, వర్క్ బుక్ మరియూ టీచర్ హ్యాండ్ బుక్ రచనకు ముండ్లమూరు మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద ఉల్లగల్లుకు చెందిన ఉపాధ్యాయులు బేతా వెంకటేశ్వర్లు రాష్ట్ర స్థాయిలో ప్రాతినిత్యం వహిస్తున్నారు. తనదైన వినూత్న ఆలోచనలతో విద్యార్థులకు సులభంగా అర్థమ్యే శైలిలో పాఠ్యాంశాలను రూపొందించినందుకు వీరిని ఎస్‌సీఈఆర్‌టీ డైరక్ట్ ఎంవీ కృష్ణారెడ్డి అభినందించారు. రాబోవు కార్యశాలలో కూడా ఇలాగే మెరుగైన పాఠ్యపుసకాలను రూపొందించి జాతీయ స్థాయిలో మన పాఠ్యపస్తకాలు ఇతర రాష్ట్రాలకు అనుసరణీయంగా ఉండేలా రూపొందించాలని ఆయన అభిలాషించారు.

## నేడు కళాంజలి ఈవెంట్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**

మన దర్శిలో కళాంజలి ఈవెంట్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు పొదిలి రోడ్డులోని కిజిజి పబ్లిక్‌హైస్కూల్ ఆవరణలో ఈనెల 13న మంగళవారం రాత్రి 6గంటలకు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కో కన్వీనర్ దిడ్ల రమేష్, గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సందర్భంగా జబర్దస్త్ టీం బుల్లెట్ భాస్కర్, టీంతో పాటు అంతర్జాతీయ దివ్యాంగుల కళాకారులచే డాన్స్ నాట్య మయూరి కూచిపూడి నృత్యం కళాకారులు ప్రోత్సహించేందుకు మన దర్శిలో సందడి చేసేందుకు మన దర్శిలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున కళాకారులు కళాభిమానులు కళా పోషకులు మన దర్శి నియోజకవర్గ ప్రజలు పాల్గొని ఈ సంక్రాంతి సంబరాలు జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ప్రకాశం జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, దర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ నాయకులు లలిత్ సాగర్, యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్‌బాబులు పాల్గొంటారని తెలియజేశారు.

## మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పులి శ్రీనివాసులు నియామకం



**మార్కాపురం, జనవరి 12, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పులి శ్రీనివాసులు ఐఏఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న పులి శ్రీనివాసులు, గతంలో ప్రకాశం జిల్లా డీఆర్‌వోగా కూడా సేవలందించారు. పరిపాలనా అనుభవం కలిగిన అధికారి కావడంతో మార్కాపురం జిల్లా అభివృద్ధికి ఆయన నియామకం దోహదపడనుందని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన రోణంగి గోపాలకృష్ణ బదిలీ అయ్యారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## మార్కాపురంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**- మహిళల కోసం ముగ్గుల పోటీలు, సంప్రదాయ ఆటలు, విలువైన బహుమతులు**

**మార్కాపురం, జనవరి 12, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పట్టణ మహిళల కోసం వివిధ రకాల సంప్రదాయ ఆటలతో పాటు ఉత్సాహభరితమైన పోటీలను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు నాయుడు బజార్‌లో ఈ కార్యక్రమాలు ప్రారంభంకానున్నాయి. ముగ్గుల పోటీలు,టగ్ ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, కోలన్న వంటి ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి విలువైన బహుమతులు అందజేయనున్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతిగా ఫ్రిడ్జ్, రెండో బహుమతిగా 32ఇంచెస్ టీవీ, మూడో బహుమతిగా టేబుల్ టాప్ గ్రైండర్ అందజేయనున్నారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా వాషింగ్ మిషన్, రెండో బహుమతిగా 32 ఇంచెస్ టీవీ, మూడో బహుమతిగా టేబుల్ టాప్ గ్రైండర్ ఇవ్వనున్నారు. మ్యూజికల్ చైర్స్ మరియు లెమన్ స్పూన్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతిగా రూ.6వేలు, మూడో బహుమతిగా రూ.4వేలు విలువైన షాపింగ్ కూపన్లు అందజేయనున్నారు. కోలన్న పోటీలో మొదటి బహుమతిగా 20మిక్సీలు, రెండో బహుమతిగా 20రైస్ కుక్కర్లు, మూడో బహుమతిగా 20ఇడ్లీ కుక్కర్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన ఆసక్తిగల మహిళలు నాయుడు బజార్‌లోని టెక్స్ మో మోటార్స్ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

## అభివృద్ధికి కేర్ అఫ్ అడ్రస్ ఎరిక్షన్ బాబు

**- ఐదేండ్లు అధికారంలో ఉండి ఏమి చేశారు ?**

**- మండిపడిన మండలపార్టీ కన్వీనర్ వలరాజ్**



**త్రిపురాంతకం, జనవరి 12,ప్రభాతావార్త**

తెలుగుదేశం పార్టీ మండల కన్వినర్ మేకల వలరాజ్ యాదవ్ తన ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్సార్సీపీ నాయకులపై, మండల పార్టీ నాయకులుపై తనదైన శైలిలో ఘాటు విమర్శలు చేశారు. ఐదేళ్ళ అధికారం ఉండి కనీసం మండలంలో నైనా చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి పని లేదయే, ఎర్రగొండపాలెం నుండి త్రిపురాంతకం వరకు 20 కిలోమీటర్లు రోడ్డు నిర్మించలేని మీరా మమ్మల్ని, మా నాయకుడిని విమర్శించేది ? మా ప్రభుత్వం వచ్చి పూర్తిగా రెండు సంవత్సరాలు నిండకుండానే రూ.400కోట్ల తెచ్చి ఎక్కడ ఏ పనులు అవసరమో గుర్తెరిగి ఆ పనులు చెక, చెక చేసుకుంటూ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న నాయకుడు గూడూరు ఎలక్షన్ బాబు అని, అలాంటి నాయకుడిపై అవాకులు చావాకులు పేలుతే సహించేది లేదని ఈ సందర్భంగా మీడియా ముఖంగా ఆయన తెలియజేశారు, అంతే కాదు ఎస్సీ, బిసిలు అంటే మీకు చులకన, వారిని ఓటు బ్యాంకు గానే చూసారు తప్ప, వారికి చేసిన అభివృద్ధి ఏమిలేదని, మీ వైస్సార్సీపీ కార్యకర్త ఇద్దరు చనిపోతే కనీసం పరామర్శించిన దాఖలాలు లేవు, మేము వెళ్లి ఆకుటుంబాన్ని ఆదుకున్నాం అని ఈసందర్భంగా ఆయన గుర్తు చేశారు, తదుపరి వాటర్ షెడ్ డీసీ దేవినేని చలమయ్య మాట్లాడుతూ ఎక్కడి కాలువలు అక్కడే ఉంచి, పూర్తికాని వెలుగొండ ప్రాజెక్ట్ కి రిబ్బన్ కటింగ్ చేసి జాతికి అంకితం అని ఫోటోకి ఫోజులిచ్చింది మీరు అని అయన విమర్శలు చేశారు,అనంతరం మల్లెల అల్లూరిరెడ్డి మిట్టపాలెం సొసైటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మా నాయకుడు డబ్బులకు పదవులు ఇస్తాడు అని మీరు అంటున్నారు, మా నాయకుడు, సొసైటీ ప్రెసిడెంట్ పదవి ఇచ్చినా, ఫీల్డ్ అసిస్టెంట్ పదివి ఇచ్చినా, డీలర్ పోస్ట్ ఇచ్చినా ఒక్క రూపాయ కూడా తీసుకొని నాయకుడు మా ఎరిక్షన్ బాబు అని అయన మాట్లాడారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

## సంక్రాంతి సందర్భంగా క్రికెట్‌టోర్నమెంట్

**రాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని జేపీ చెరువు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు కాకర్ల ప్రసాద్, తురిమెళ్ళ శివశంకర్ తెలిపారు. నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం చైర్మన్ సిద్ధం నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తిగల టీములు రూ.200లు ప్రవేశ రుసుము చెల్లించి పాల్గొనాలని వివరాలకు 6301384251, 9705082162 నంబర్‌లను సంపాదించాలని కోరారు.

## హెల్మెట్లు తప్పకుండా ధరించాలి : (సిఐ రామకోటయ్య)

**రాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని గిద్దలూరు రూరల్ సీఐ జె రామ కోటయ్య అన్నారు. రంగారెడ్డిపల్లి క్రాస్ రోడ్డు జాతీయ రహదారిపై సోమవారం ఆయన తమ సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్లు ప్రమాదాల సమయంలో భద్రతనిస్తాయని అన్నారు. నిబంధనలు పాటించక పోతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు,ఏఎస్ఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పోలీసులు, రోడ్డు భద్రత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమాలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి : రైతు సంఘం డిమాండ్



**మార్కాపురం, జనవరి 12, ప్రభాతవార్త**

ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న ప్రజా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం నాయకులు దేవేండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతు–కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, వీబీ–రామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు ప్రజా ఉద్యమాలను అణిచివేసేలా ఉన్నాయని విమర్శించారు. అనకాపల్లి రైతు సంఘం నాయకులు అప్పలరాజుపై పీడీ యాక్ట్ విధించడాన్ని ఖండిస్తూ, అక్రమ అరెస్టులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, డి పుల్లయ్య, వి జోసెఫ్, పి కొండయ్య, ఓర్స్ అడివయ్య, కట్ట సుబ్బారావు, పిల్లి ప్రసాదు, జవాజి రాజు, కే కోటేశ్వరరావు, గుండాల కాశయ్య, రైతు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆశయాలు యువతకు మార్గదర్శకం



**మార్కాపురం, జనవరి 12, ప్రభాతవార్త**

డా. స్యామ్యుయేల్ జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, మార్కాపురం కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలు యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రాంగణంలో భోగి పండుగను పురస్కరించుకుని ప్రీపొంగల్ సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వెలిగించి, సంప్రదాయ వాతావరణంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలు కళాశాల మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి ప్రసన్నకుమార్, డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డా. సునీత, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. కె అశోక్ బాబు, ఐక్యూఏసి ఇన్‌చార్జ్ సయ్యద్ ముజీబ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**కొమరోలు జనవరి, ప్రభాతవార్త**

కొమరోలు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 14వ తేది బుధవారం మధ్యాహ్నం 3గంటలకు గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5 వేల నగదు బహుమతి, ద్వితీయ బహుమతిగా రూ.3వేల, తృతీయ బహుమతిగా రూ.2వేల బహుమతులుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు రూ.5 ఎంట్రీ ఫీజ్‌గా చెల్లించాలన్నారు. ముగ్గు పిండి, రంగులు పోటీ దారులు తెచ్చుకోవాలన్నారు. బుధవారం ఉదయం 10 గంటల లోపు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 989442545,798180497 నంబర్లను సంప్రదించాలన్నారు.

## రెవెన్యూ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**- జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాలు జిల్లాస్థాయి**

**- మీకోసం కార్యక్రమంలో 178కు పైగా అర్జీల స్వీకరణ**

**- ప్రజల సౌకర్యార్థం కలెక్టర్ కార్యాలయానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు**



**మార్కాపురం, జనవరి 12, ప్రభాతవార్త**

రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో రెండో జిల్లాస్థాయి మీకోసం కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ క్లినిక్ ద్వారా 104 అర్జీలు, ఇతర శాఖలకు సంబంధించినవి 74 అర్జీలు మొత్తం 178కు పైగా అర్జీలు స్వీకరించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అర్జీలలో ఎక్కువగా భూ ఆక్రమణలు, ఇతరుల పేర్లతో ఆన్‌లైన్ చేయడం, అసైన్‌మెంట్ భూముల సమస్యలు, ఇంటి స్థలాలకు సంబంధించిన అంశాలే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల రెవెన్యూ అధికారాలను కిందిస్థాయికి బదలాయించిన నేపథ్యంలో, జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారాలను ఆర్డీవోలకు, డివిజన్ అధికారాలను తహసీల్దారులకు అప్పగించిందని వివరించారు. మీకోసం కార్యక్రమంలో అర్జీ ఇస్తే తప్పకుండా పరిష్కారం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉన్నందున, రెవెన్యూ సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ వారం నుంచి కలెక్టరేట్‌లో మీకోసం కార్యక్రమంతో పాటు రెవెన్యూ క్లినిక్ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. మార్కాపురం జిల్లా ఏర్పడటం వల్ల ప్రజలకు అధికార యంత్రాంగం మరింత చేరువైందన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లో ఉన్న పాత రికార్డులను మార్కాపురానికి తెప్పించి సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకటేశ్వరరావు, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్ తదితరులు జాయింట్ కలెక్టర్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజల సౌకర్యార్థం పట్టణం నుంచి కలెక్టర్ కార్యాలయానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం విశేషం.

## పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సమన్వయంతో పనిచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**



**మార్కాపురం, జనవరి 12, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మార్కాపురం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి పార్టీ విధానాలను ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## శర్మసార్ మృతి - పలువురి సంతాపం

**వలేటివారిపాలెం జనవరి 12 ప్రభాతవార్త**

వలేటివారిపాలెం మండల సరిసర ప్రాంతాలలో సుపరిచితుడు వలేటివారిపాలెం నివాసి విక్కిరాల బాష్యకార శర్మ (75) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు.దీంతో వలేటివారిపాలెంకు చెందిన పలువురు ప్రముఖులు ఆయన మృతికి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తున్నారు. గత కొంతకాలంగా ఈయన అనారోగ్యంతో బాధపడుతున్నారు.మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు వెళ్తుండగా మార్గమద్యంలో ఆయన మృతిచెందారు.దీనితో ఆయన కుటుంబసభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. శర్మాసార్‌గా గుర్తింపు పొందిన ఈయన 1976లో తన స్వగ్రామమైన పాతశింగరాయకొండ నుంచి వలేటివారిపాలెం పొట్టచేతబట్టుకొని వచ్చారు. విద్యార్ధులకు కాన్వెంటు చెపుతూ జీవనం ప్రారంభించారు. విద్యారంగంతోపాటు నాటకరంగంలో ఆయన మంచి ప్రావీణ్యం సంపాయించారు.ప్రభుత్వం నుంచి 2 నంది అవార్డులు పొందారు. స్దానిక వలేటివారిపాలెం రామాలయం ధర్మపూజారిగా వ్యవహరించారు.దండోరా,సత్యం సంపద అనే నాటకాల ప్రదర్శనలో ఆయనకు నంది అవార్డులను ప్రభుత్వం బహుకరించింది,తొలుత ట్యూషన్‌లతో జీవనం ప్రారంభించారు.ఆయన ఇద్దరు కుమారులు,మరియు కుమార్తె టీచర్లుగా జీవితంలో స్దిరపడ్డారు.ఈయన మృతిపట్ల మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం,సీనియర్ పాత్రికేయులు మరియు వార్త కందుకూరు డివిజన్ఇన్‌చార్జీ కామేపల్లి రమణయ్య, తెదేపా సీనియర్ నేతలు వలేటి మధు,కాకుమాని హర్ష, డీలరు కాకుమాని ఆంజనేయులు తదితరులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.



## పేదల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయం...





**పెద్దారవీడు ,ప్రభాతవార్త**

పేద ప్రజల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని పెరగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు.పెద్దారవీడు మండలం బద్వీడులో రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి ఎరిక్షన్‌బాబు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి వానికి రెండు కళ్ళు అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజారంజిక పాలన సాగిస్తున్నారన్నారు. మార్కాపురం జిల్లా చేస్తామని ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు జిల్లా చేసి ప్రభుత్వంచిత్తశుద్ధిని చాటుకుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తిచేసి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మెట్టు శ్రీనివాస రెడ్డి, మాజీ కన్వీనర్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి,బి.చెర్లోపల్లి సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు మూడు మంచి కొండగురవయ్య, కంచర్ల తిరుపాలు, లింగాల అబ్రహం, బొచ్చు వెంకటేశ్వర రెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన వాహనాలు



**రాచర్ల, జనవరి 12, ప్రభాతవార్త**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వాహనాలు దగ్ధమైన సంఘటన మండలంలోని అనుమలవీడు గ్రామం లో సోమవారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో జరిగింది గ్రామానికి చెందిన దూదేకుల పెద్ద మోలాలి తన గృహ సమీపంలో ఒక షెడ్ ఏర్పాటు చేసుకొని అందులో తన కార్యక్రమాలు నిర్వహించుకునే వాడు ఆదివారం రాత్రి కూడా కార్యక్రమాల అనంతరం తనకు సంబంధించిన కారు ద్విచక్ర వాహనం చెట్లకోత మిషన్లు షెడ్ లో ఉంచి తమ గృహంలో నిద్రకు ఉపక్రమించారు ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో షెడ్ లో ఉన్న వాహనాలు కోత మిషన్లు మంటల్లో దగ్ధమయ్యాయి మంటలు గమనించిన కుటుంబ సభ్యులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను ఆర్పి వేశారు ఈ ప్రమాదంలో దాదాపు మూడున్నర లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధితుడు పెద్ద మోలాలి తెలిపాడు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన డా॥దివి



**కందుకూరు జనవరి 12 ప్రభాతవార్త**

కనిగిరి ఎమ్మెల్యే డా॥ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సందర్భంగా కందుకూరు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం కనిగిరిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్స్ ఇద్దరు ప్రకాశం జిల్లా రాజకీయాల గురించి సుధీర్ఘంగా చర్చించుకున్నారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల మల్లిఖార్జునరావు , తోకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## మాజీమంత్రిని కలిసిన వైసీపీనేత బుర్రా



**కందుకూరు జనవరి 12 ప్రభాతవార్త**

మాజీ మంత్రివర్యులు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని సోమవారం కనిగిరి మాజీ శాసనసభ్యులు మరియు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.పలు అంశాలను చర్చించుకున్నారు.పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని మంత్రి కాకాని బుర్రా మధుసూదన్‌కు సూచించారు.

## పొగాకు సాగులో మెళుకవలు పాటించండి




**వలేటివారిపాలెం జనవరి 12 ప్రభాతవార్త**

పొగాకు సాగులో మెళుకవలు పాటించాలని వేలం నిర్వహణ అధికారి చంద్రశేఖర్ అన్నారు. ఆకురెలుపు, క్యూరింగ్స్,గ్రేడింగ్ మరియు పొగాకులో అన్య పదార్థాల నిర్మూలనపై అమ్మపాలెం గ్రామంలో శిక్షణా కార్యక్రమం జరిగింది.ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ మరియు పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన వంటి అంశాలపై రైతులకు అవగాహన కలిగించారు.ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలి అన్నారు. గ్రేడింగ్ సమయంలో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్దాలను అందులో వేయాలని చెప్పారు. బారన్ లో కురోమీటర్ వాడాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు ఇంకా బ్యారెన్ లో క్యురింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అనంతరం పొగాకు తోటలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఐటీసీ మేనేజర్ శ్రీ విజయ్‌కుమార్ ,మేనేజర్ సుబ్బా నాయుడు పొగాకు బోర్డు సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు

## పందలపాడులో పాస్ పుస్తకాలు పంపిణీ



**కందుకూరు జనవరి 12 ప్రభాతవార్త**

కందుకూరుమండలంలోని పందలపాడు గ్రామంలో స్దానిక తహసిల్దార్ హుసేనయ్య ఆధ్వర్యంలో రైతుపట్టాదార్ పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం హర్షించదగ్గపరిణామమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలపై తన బొమ్మ వేసుకోవడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సాయి కిరణ్,వీఆర్వో వెంకట్రావు, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ వేణుగోపాల్,టీడీపీ నేతలు కంజుల వెంకట్రామిరెడ్డి, రామచంద్రారెడ్డి,కూనం సుబ్బారెడ్డి,కంజుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలకు దూరంగా పతంగులను ఎగురవేయండి

**- ఏడీఈ శ్రీనివాసరావు**



**వేటపాలెం, జనవరి 12, ప్రభాతవార్త**

వేటపాలెంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం నందు సెక్షన్ ఆఫీసర్ల సమావేశాన్ని విద్యుత్ ఏడీఈ పెరుగు శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు. ముందుగా అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన సంక్రాంతి పండుగ జరుపుకోవడంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. సంక్రాంతికి పిల్లలు ఎగురవేసే గాలి పటాలు కరెంటు తీగలకు తగిలి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నందువలన గాలి పటాలను పెద్దల సమక్షంలో కరెంటు తీగలు లేని ఖాళీ స్థలాలలో ఎగురవేయాల్సిందిగా సూచించారు. పెద్దలు గాలి పటాల విషయంలో పిల్లలను అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు.

## సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి శంకుస్థాపన



**వేటపాలెం, జనవరి 12, ప్రభాతవార్త**

దేశాయిపేట రామనగర్ నందు వేటపాలెం మండల ప్రజా పరిషత్ నిధులు రూ.5,50,000లతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నిర్వహించారు. అదే విధంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద రూ.13,00,000లతో నిర్మించనున్న సీసీ రోడ్లు పనుకుల ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

8_8.qxd 1/13/2026 12:00 AM Page 1



# మాచవరంలో మూడు కొత్త డ్రైన్లకు శంకుస్థాపన

**- మన ఊరు మన ఉగ్ర హామీ అమలు**



**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణం మౌలిక వసతుల అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు పడింది. 2024 ఎన్నికల్లో ఇచ్చిన మన ఊరు - మన ఉగ్ర హామీలో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ 6వ వార్డు మాచవరంలో కొత్తగా మంజూరైన మూడు డ్రైనేజీ నిర్మిణ పనులకు ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో వార్డుల వారీగా పనులు చేపడుతున్నట్లు నేతలు వెల్లడించారు. మాచవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు బుల్లా బాలబాబు, షేక్ రహీమాన్, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, వార్డు అధ్యక్షులు ఏనుగ శ్రీను, రామ సుబ్బారెడ్డి, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, బత్తుల బుజ్జి, వెంగళరావు, అంజి నాయుడు, నాగ యాదవ్, మోహన మురళి, నరేష్, ముత్యాల, అచ్చాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పేద రోగులకు ఆపన్న హస్తం

**- స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్టు**



**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులు వారి బంధువులు పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్టు సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ ప్రేమ పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కన్వీనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ పేదవారికిఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బంది పడే పేదవారు ప్రతి సోమవారం జరిగే ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్టు సభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది శంకర్, స్నేహహస్తం సభ్యులు శివశంకర్, మోహన్ కుమార్, గౌస్, కాశీం పీరా, లక్ష్మణాచారి, కిషోర్‌బాబు, మెర్లిన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన అబ్దుల్ గఫార్



**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధియే ముఖ్య ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని 6వ వార్డులో బీపీసీ , ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా 89 లక్షల నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను సోమవారం మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలు మౌలిక వసతులు కల్పించి మున్సిపాలిటీని అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీ కాలువలు నిర్మాణ పనులను పొందిన కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మున్సిపాలిటీని సుందరీకరణ చేయనున్నట్లు తెలిపారు.

## కనిగిరి నుంచి మార్కాపురం జిల్లా కేంద్రానికి నూతన బస్సు సేవ ప్రారంభం



**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**

కనిగిరి ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి నూతనంగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా కేంద్రానికి బస్సు సేవను ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సయానా బేగం, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, టీడీపీ యువజన అధ్యక్షుడు అచ్చాల రవి, తమ్మినేని వెంకటరెడ్డి, గుడిపాటి ఖాదర్, షేక్ ఖాజా రెహమాన్, వెన్న శ్రీనివాసరెడ్డి, ఉండేలా శ్రీనివాసరెడి, ఐవి నారాయణ,కొబ్బరి బొండాల సుబ్బారావు,చీకటి వెంకట సుబ్బయ్య, పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, రాచపూడి వెంకటేశ్వర్లు, నారపుశెట్టి నరసయ్య నాయుడు, షేక్ గయాజ్, రీటా ఫయాజ్, సాంసన్, నజీముద్దిన్, జకరయ్య, తమ్మినేని సురేంద్రరెడ్డి, బి.రామ సుబ్బారెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, పాతూరు నాగ,గోనుగుంట పవన్ కుమార్, షేక్ ఇస్మాయిల్, ఏనుగు శ్రీనివాసరెడ్డి, మల్లిఖార్జున, ఇతర నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పాలనలో ప్రతి ఇంటిలో సంతోషం

**- 2029లో కూడా కూటమిదే విజయం**

**- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి ఆగలేదు**

**- కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకం**

**- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**లింగసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో ప్రతి ఇంటిలో సంతోషం కనిపిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 2029లో కూడా కూటమి ప్రభుత్వమే వస్తుందని స్పష్టం చేశారు. లింగసముద్రం మండలం అంగి రేకులపాడు, మేదరమెట్ల పాలెం పంచాయతీ లోని జంగాలపల్లిలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 వీపీఆర్ అమృత ధారవాటర్ ప్లాంట్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అంగిరేకుల పాడులో సిమెంట్ రోడ్లు, గోకులం షెడ్లను వారు ప్రారంభించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కళ్లలో నేడు సంతోషం కనిపిస్తోందంటే అది సీఎం చంద్రబాబు పాలన వల్లే సాధ్యమన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 1వ తేదీనే పింఛన్లు అందిస్తున్నారని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నారని చెప్పారు. ప్రజలకు అవరం అయిన పనులు మాత్రమే చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్నారన్నారు. కందుకూరు మళ్లీ ప్రకాశం జిల్లాలో కలవడంలో ఆయన కృషి చాలా ఉందన్నారు. నియోజకవర్గంలో వివిధ బ్రిడ్జిల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని చెప్పారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2017లో ఏర్పాటు చేసి ప్లాంట్స్ కూడా ఇప్పటికి పని చేస్తున్నాయని వివరించారు. వీపీఆర్ నేత్ర ద్వారా మూడు మండలాల్లో 15 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు, 8 వేల మదికి అద్దాలు అందజేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 145 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించినట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధితో కందుకూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఎలాంటి డోకా ఉండదన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఎంపీలు గ్రామాలకు ఒక్క రోజు కూడా వచ్చే వారు కాదని, కానీ నేడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిత్యం ప్రజల మధ్యే తిరుగుతుంటారని చెప్పారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు 3 వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించామని, వందల కోట్ల అభివృద్ధి పనులు కేటాయిస్తున్న సీఎం చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా దాదాపు 10 కోట్ల ఊపాయలు ప్రజలకు అందించామన్నారు. బీపీసీఎల్ కంపెనీ ఇండో సోల్ సోలార్, రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, మాధవి, శ్రీనివాస్‌బాబు, మండల పార్టీ టీడీపీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పూరిమెట్ల గురునాథం, దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, చిమ్మిరి వంశీ, అల్లం సుబ్బారావు, కూరపాటి విజయ భాస్కర్, కూరపాటి శ్రీనివాసులు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, బెల్లం కృష్ణమోహన్, మద్దసాని మహేంద్ర, వంకాయలపాటి మాల్యాద్రి, మనోహర్, రంగయ్య, వీరస్వామి, సాంబయ్య, రఫీ, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనకనమిట్ల మండల పీఆర్టీయు నూతన కార్యవర్గం ఏర్పాటు




**కొనకనమిట్ల, జనవరి 12, ప్రభాతవార్త**

కొనకనమిట్ల మండల పీఆర్టీయు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటైంది. అధ్యక్షులుగా చిలకల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వల్లూరి సుధాకర్, దగ్గు రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా పప్పుల శ్రీనివాసులు, చిలుకూరి సుధాకర్, పి.జయకుమారి, కార్యదర్శులుగా టి.శ్రీనివాసరెడ్డి, ఎస్కే గౌస్ భాషా, జిల్లా కౌన్సిలర్లుగా నూతలపాటి వెంకట సుబ్బయ్య, సలువాది మల్లిఖార్జున, ఎన్నికల అధికారిగా జిల్లా పీఆర్టీయు ప్రధాన కార్యదర్శి వెన్నా వెంకటరెడ్డి, ముఖ్య అతిధిగా పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డిలు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుక



**నాగులుప్పలపాడు, జనవరి 12, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పు గుండూరు గ్రామంలో వివేకానంద సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ వివేకానంద ధ్యాన మందిరం నందు జాతీయ యువజన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైద్యులు జి.సుబ్బారావు, వాసవి ఇంటర్నేషనల్ సభ్యులు కొంజేటి వెంకట సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు మున్నగి వెంకటరావు, సభ్యులు మాదాసు రాంబాబు వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి వివేకానంద సేవా సమతి వ్యవస్థాపకులు కామిశెట్టి శంకరరవు వ్యవహారించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ నేటి యువత ధీరత్వంతో ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని, వివేకానంద కోరుకున్నట్లు ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగి బాధ్యత కలిగి దేశం సేవలో పాల్గొనాలని ఉపదేశించారు. గాదంశెట్టి శ్రీనివాసులు తెలుగు పండిట్ మాట్లాడుతూ వివేకానంద సనాతన ధర్మాన్ని భగవాన్ శ్రీరామకృష్ణ పరమ హంస శిష్యులుగా విశ్వావ్యాపితం చేశాడన్నారు. నేటి విద్యార్థులు దీనికి భయపడకుండా విద్యలో ప్రతిభ చూపాలన్నారు. కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షులు కొల్లా శ్రీనివాసరావు, సెక్రటరీ పావులూరి శివాజీ, సభ్యులు గందు హరిబాబు, గోగినేని శ్రీనివాసరావు, కామిశెట్టి రామకృష్ణ, వాసవి క్లబ్ కొంజేటి జలంధర్, భవనం శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, స్వర్ణలత, కరెంటు వెంకటరావు, రిటైర్డ్ పీఈటీ వసంత గోపాలరావు, వంకా సుబ్బారావు, అలుగుల శ్రీరామమూర్తి, కొంజేటి రాజశేఖర్, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేసిన యారవ, బొల్లా



**పామూరు, జనవరి 12, ప్రభాతవార్త**

పామూరు మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో నూతన సంవత్సర, సంక్రాంతి సీజన్ 8 మెగా క్రికెట్ టోర్నమెంట్ భాగంగా సోమవారం ఆడిన మ్యాచ్‌లో విజయం సాధించిన టీం సభ్యునికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఫీల్డ్‌ని అందజేసి అభినందనలు తెలిపిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పామురు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు. ఈ కార్యక్రమంలో పామూరు మండల కో క్లస్టర్ ఇన్‌చార్జి గోళ్ల వీరబాబు, పామూరు పట్టణ ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, కంబాలదిన్నె యువజన నాయకులు గోళ్ళ వీరాంజనేయులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## 72 మంది బాధితులకు రూ.28 లక్షల 68 వేలు

## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, జనవరి 12, ప్రభాతవార్త**

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో సోమవారం నాడు నియోజకవర్గ పరిధిలోని 72 మంది బాధితులకు 28 లక్షల 68 వేల 469 రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయ్ కుమార్ పంపిణీ చేశారు. సంతనూతలపాడు చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల పరిధిలోని 72 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఈ నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 9 కోట్ల రూపాయలు మేరకు బాధితులకు వైద్య సేవలు పొందిన వాటి నిమిత్తం సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య చైర్మన్ మండవ జయంతిబాబు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి మండలాల టీడీపీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తెళ్ళ మనోజ్ కుమార్, గొట్టిపాటి రాఘవరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, టీడీపీ నాయకులు నువ్వుల మీరయ్య, మారెళ్ళ శ్రీనివాసవు, రావుల సుబ్బారావు, పసుపులేటి మోహన్, వలేటి తిరుపతి స్వామి, నల్లూరి గోపి, కొల్లా మమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్‌కు 50 అర్జీలు



**సంతనూతలపాడు, జనవరి 12, ప్రభాతవార్త**

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన ప్రజాదర్బార్‌కు నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 50 అర్జీలు దాఖలు అయ్యాయి. అర్జీదారులు మొదట ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు తమ సమస్యలను విన్నవించి తదుపరి అర్జీలను అందజేశారు. కొన్ని సమస్యలకు సంబంధించి అధికారులతో స్వయంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఫోన్లో మాట్లాడి అక్కడే కొన్నింటిని పరిష్కరించారు. అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, నూతన పెన్షన్లు తదితర వాటికి సంబంధించి సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల పరిధిలోని ప్రజలు ఈ ప్రజా దర్బార్‌లో ఈ అర్జీలను ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య చైర్మన్ మండవ జయంతిబాబు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల టీడీపీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, తెళ్ళ మనోజ్ కుమార్, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, సంతనూతలపాడు మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, పలువురు అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు దుర్వినియోగంపై చర్యలు చేపట్టాలి

**సంతనూతలపాడు, జనవరి 12, ప్రభాతవార్త**

సంతనూతలపాడు గ్రామ పంచాయతీలో సంతనూతలపాడుకు చెందిన ఎస్కే మస్తాన్‌వలికి పంచాయతీ కామ్మికుడిగా పని చేయకుండా మూడు సంవత్సరాలు పాటు పంచాయతీ వారు నిధులు చెల్లించారని దీనిపై ఎంక్వైయిరీ చేసి చర్యలు తీసుకోవాలని ఒంగోలు కలెక్టరేట్లో సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో సంతనూతలపాడుకు చెందిన షేక్ నాగూర్ వలి వినతిపత్రం అందజేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణకు నాగూర్ వలి ఈ వినతిపత్రం అందజేశారు. నెలకి రూ.9వేల లెక్కన 36 నెలల పాటు మస్తాన్ వలి బ్యాంకు అకౌంట్ నందు పంచాయతీ వారు ఈ నగదును జమ చేసినట్లు నాగూర్ వలి అధికారులకు తెలియజేశారు. గత వైసీపీ పాలనలో 2021 నుండి 2024 సంవత్సరం వరకు ఈ నగదును చెల్లించినట్లు నాగూర్ వలి పేర్కొన్నారు. దీనిపై ఎంక్వైయిరి చేసి చర్యలు చేపట్టాల్సిందిగా నాగూర్ వలి కోరారు. సదరు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ జిల్లా డీపీవోకు దీనిని రిఫర్ చేశారు.

## నేడు విద్యుత్ శాఖ మంత్రి పర్యటన వివరాలు



**కొరిసపాడు , జనవరి 12, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం కొరిశపాడుమండలం, జె.పంగులూరు మండలాలో పర్యటించనున్నారు. ఉదయం 10.15గంటలకు రావినూతల గ్రామంలో కారుసాల సింగయ్య విగ్రహా అవిష్కరణ, 11.15గంటలకు మాలెంపాటి వారిపాలెం, మధ్యాహ్నం జె.పంగులూరు మండలం ముప్పవరంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని ఆయన కార్యలయం విడదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## తలరాతలను మార్చేది పుస్తక పఠనంమే - మన్నం త్రిమూర్తులు



**అద్దంకి, జనవరి 12, ప్రభాతవార్త**

విజయవాడలో 36వ పుస్తక మహోత్సవం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం జరిగింది. డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్న మరో గ్రంథాలయ ఉద్యమం నేత మంచికంటి వెంకటేశ్వరరెడ్డి కథా సంకలనం గ్రంథ ఆవిష్కరణ జరిగింది. గ్రంధా ఆవిష్కర్త శ్రీ శ్రీ ప్రింటర్స్ విజయవాడ అధినేత విశ్వేశ్వర రావు ఆవిష్కరించారు. తొలి ప్రతిని జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు, మరో గ్రంథాలయ ఉద్యమం ఆంధ్ర ప్రదేశ్ శాఖ సభ్యులు మన్నం త్రిమూర్తులుకి అందజేశారు. పుస్తక సమీక్ష చినుకు ఎడిటర్ నందూరి రాజగోపాల్ సమీక్షించారు.ఈ గ్రంథావస్కరణ సభలో మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ పుస్తక మహోత్సవం విద్యార్థిని,విద్యార్థులకు గ్రంథ పఠన ప్రియులకు అన్నిటికంటే పెద్ద పండుగ అని,ఆ కలని తీర్చేది ఆహారం కాదు,పుస్తకం కూడా అని అంటూ తలరాతలను మార్చేది గ్రంథపఠన మేనని త్రిమూర్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణకు చెందిన వివిధ జిల్లాల సాహితీ అతిరథ మహారథులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల పట్ల ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించాలి

**- లా అండ్ ఆర్డర్ కంట్రోల్లో నిస్పక్షపాతంగా వ్యవహరించాలి**

**- ప్రకాశం జిల్లా ఎస్పీ బి.హర్షవర్ధన్ రాజు**





**కొరిసపాడు, జనవరి 12,ప్రభాతవార్త**

పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల సామరస్యంగా వ్యవహరిస్తూ ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ బి హర్షవర్ధన్ రాజు తమ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన మేదరమెట్ల కొరిసపాడు పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. మేదరమెట్ల కొరిసపాడు పోలీస్ స్టేషన్లను తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్కు వచ్చిన అర్జీదారులతో సిబ్బంది సామరస్యంగా వ్యవహరించి వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలా చర్యలు గై కొనాలన్నారు. అంతేకాక లా అండ్ ఆర్డర్ కంట్రోల్ విషయంలో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ చట్టబద్ధంగా ప్రవర్తించాలన్నారు. రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు గుండాటలు నిర్వహించే వారి పట్ల కఠినంగా వ్యవహరించి వాటిని అరికట్టాలన్నారు. రాష్ట్ర హైకోర్టు కూడా కోడి పందాలు జూదములు పై నిషేధం విధించి అలా నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించింది అన్నారు. కేసుల పరిష్కారంలో సిబ్బంది టెక్నాలజీని ఉపయోగించి కేసుల పరిష్కారంలో వేగవంతం చేయాలన్నారు. క్రొత్తగా తిరిగి అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో విలీనమవడంతో తాను రెగ్యులర్‌గా ఈ పర్యటన చేపట్టానన్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట ఒంగోలు డిఎస్పి లక్ష్మీనారాయణ,అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, మేదర మెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, కొరిసపాడు ఎస్సై వై సురేష్ లతోపాటు రెండు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సింగయ్య చౌదరి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి గొట్టిపాటి



**కొరిసపాడు,జనవరి 12,ప్రభాతవార్త**

మండలంలోని రావినూతల గ్రామంలో మాజీ పిఎసిఎస్ రావినూతల అధ్యక్షులు దివంగత కారుసాల సింగయ్య చౌదరి విగ్రహాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరిస్తారని, పిఎసిఎస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో పిఎసిఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరిస్తార న్నారు. ఆయన సుదీర్ఘకాలం పిఎసిఎస్ అధ్యక్షుడిగా పనిచేసిన తన పదవి కాలంలో పారదర్శకంగా ఉండి ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా విధులు నిర్వహించారన్నారు. అంతేకాక స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 1983 ప్రాంతంలో కేజీ రెండు రూపాయల బియ్యం పథకాన్ని రావినూతల పిఎసిఎస్ ఆవరణలో ప్రారంభించేలా చేశారన్నారు. అంతేకాక టిడిపి అభిమానిగా ఆయన మరణించే వరకు తన నిబద్ధతకొనసాగించారన్నారు. ఈవి గ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పిడిసిసి బ్యాంక్ ఒంగోలు చైర్మన్ డాక్టర్ కామినేని సీతారామయ్య, ప్రకాశం జిల్లా సహకారశాఖ అధికారి లక్ష్మీ, సీఈవో పి డి వి శర్మ పాల్గొంటారని, గ్రామ ప్రజలే కాక పరిసర గ్రామాల సింగయ్య చౌదరి అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

## రోటరీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు



**అద్దంకి , జనవరి 12,ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా రోటరీ ఆఫీసులో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచానికి మొట్టమొదటగా మన దేశం యొక్క సంస్కృతి, సాంప్రదాయాలని తెలియజేసినటువంటి మొట్టమొదటి వ్యక్తి శ్రీ స్వామి వివేకానందుడ ని అన్నారు. 1893లో చికాగోలో(అమెరికా) జరిగినటువంటి ప్రపంచ మహా ధార్మిక సభలో ప్రసంగంలో మన దేశ సంస్కృతి, మన దేశం సాంప్రదాయాలు గురించి ఏకధాటిగా మాట్లాడి ప్రపంచం మొత్తాన్నిఆశ్చర్య పరచటం జరిగిందన్నారు.స్వామి రామకృష్ణ పరమహంస శిష్యుడుగా మారి , రామకృష్ణ పరమహంస మఠాన్ని , కలకత్తా నగరంలో బేలూరు లో స్థాపించారు. దేశ యువతను ఉద్దేశించి ప్రతి యువకుడు ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగి ఉండాలని, సోమరితనం వదిలేసి ఉత్సాహంతో ఉరికే ఉడుకు రక్తంతో సేవ చేయాలని దేశానికి ప్రబోధించాడు. మన దేశంలో స్వామి వివేకానంద జన్మించిన రోజునే జాతీయ యువజన దినోత్సవం గా మన ప్రభుత్వం ప్రకటించడం జరిగినది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చప్పిడి వీరయ్య , సందిరెడ్డి శ్రీనివాసరావు, పి ఎల్ వి నరసింహారావు, డాక్టర్ దేవ పాలన ,మల్లాది శ్రీనివాసరావు ,పువ్వాడ రామకోటేశ్వరరావు, లేవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు



**సంతమాగులూరు, జనవరి 12, ప్రభాతవార్త**

సంతమాగులూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ డి.సుధా నిర్వహణలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాలతో జరిగింది. సంక్రాంతి పండుగ కళను తెచ్చే మామిడి తోరణాలు, బంతిపూల మాలలతో అలంకరించి పనుల పండుగగా నిర్వహించారు .రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో కార్యాలయ పరిసరాలు ముస్తాబు చేశారు.అంగన్వాడి టీచర్లకు రంగవల్లుల పోటీలు నిర్వహించటం, భోగి మంటలు సిద్ధం చేయడం, కోలాట నృత్య ప్రదర్శన, హరిదాసు వేషధారణలో బాలుడు, చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించటం, ఆరుబయట కట్ట పుల్లలతో పొంగలి ప్రసాదం చేయడం లాంటి పలు కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించి పండుగ శోభను తలపించారు .అక్షరాలతో,బొమ్మలతో,బొమ్మల కొలువుని అందంగా అలంకరించటం అందరి ప్రశంసలు అకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ప్రమీల, సుష్మారాణి, సలోమి, విజయనిర్మల, బిపిసి ఉమా,జూనియర్ అసిస్టెంట్లు అనూష మరియు సత్యానారాయణ,డిఈఓలు కిరణ్‌కుమార్, కోటేశ్వరరావు,సంతమాగులూరు,బల్లికురవ మండలఅంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పిన్నింగ్ మిల్ కార్మికులకు ప్రమాదం





**అద్దంకి, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని కుంకుపాడు స్పిన్నింగ్ మిల్లులో పనిచేసే ప్రకాష్, వలి ఇద్దరూ బైక్ పై వెళ్తూ కొటికలపూడి కాలనీ వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయారు. గాయపడిన ఇరువురిని అద్దంకి వైద్యశాలకు 108వాహనంలో తరలించారు.

## సింగరకొండలో పలు నిర్మాణాల కొరకు అధికారుల పరిశీలన



**అద్దంకి, జనవరి 12, ప్రభాతవార్త**

సింగరకొండలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పరిధిలో గోశాల, కోనేరు, మహిళల సౌకర్యార్థం టాయిలెట్స్,గాయత్రి స్థలం కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు దేవాదాయ ఇంజనీరింగ్ విభాగ అధికారులు శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, మధులు ఆయాప్రాంతాలను పరిశీలించారని ఆలయ సహాయ కమీషనర్ ఎం. తిమ్మానాయుడు తెలిపారు.

### బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలి - పల్నాడు జిల్లా అధ్యక్షులు బాబురావు



**సంతమాగులూరు, జనవరి 12,ప్రభాతవార్త**

బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని పల్నాడు జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బోధన బాబురావు అన్నారు . సోమవారం మండలం లోని బండి వారి పాలెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. అద్దంకి నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి మందా జోసఫ్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో నక్క కాంతారావు , జిల్లా బామ్ సేఫ్ నాయకులు, కటారి సుగుణ రావు, తేళ దేవదాసు ,కటారి సాంబయ్య, మందా సురేష్, ఖమ్మంపాటి వినోదు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంతమాగులూరు బీఎస్పీ మండలఅధ్యక్షులుగా చుండి విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం మాజీ ముఖ్యమంత్రి మాయావతి పుట్టినరోజు గోడపత్రికను 2026 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

